MEMBER, TELANGANA LEGISLATIVE ASSEMBLY

హైదరాబాద్

తేదీ 10. 09. 2026

గౌరవ శాసన సభాపతి గారికి,

తెలంగాణ శాసనసభ,

హైదరాబాద్.

**విషయం:** నిన్న శాసన సభలో చర్చ సందర్భంగా నకిలీ ట్విట్టర్ అకౌంట్ పేరిట అసెంబ్లీ ప్రతిష్టబీ ఆర్ ఎస్ పార్టీ ,ప్రతిపక్ష నేత ,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కె .చంద్రశేఖర్ రావు ల పరువు ప్రతిష్టలకు భంగం కల్పించిన ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారి పై రూల్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసు.

ఆర్యా ,

9 సెప్టెంబర్ 2026న శాసనసభ లో చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు అనేక సత్యదూరమైన విషయాలతో ,నిరాధార ఆరోపణలతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,ప్రతిపక్ష నేత గౌరవ శ్రీ కె .చంద్ర శేఖర్ రావు గారి ప్రతిష్టకు భంగం కల్గించడమే కాకుండా పవిత్ర శాసన సభ ను తప్పుదోవ పట్టించారు .బీ ఆర్ ఎస్ అంతర్జాతీయ కార్యదర్శి సంధ్యారావు పేరిట ఉన్న నకిలీ ఎక్స్ (ఇదివరకటి ట్విట్టర్)ఖాతా లో కేసీఆర్ ఆదేశాలతో శుద్దీకరణ కార్యక్రమం చేశామని ఉన్న పోస్ట్ ను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి గారు సభలో చదివి వినిపించారు .బీ ఆర్ఎస్ కు లేని అంతర్జాతీయ కార్యదర్శి పోస్టు సృష్టించి సంధ్యారావు పేరిట కాంగ్రెస్ ఐ టీ సెల్ వండి వార్చిన నకిలీ 'X''ఖాతా లోని పోస్టును అసెంబ్లీ లో సీఎం రేవంత్ రెడ్డి గారు చదివి వినిపించడం తీవ్రంగా పరిగణించాల్సిన విషయం .పవిత్రమైన చట్ట సభలో అవాస్తవాలతో సీఎం నకిలీ పత్రాలను ప్రదర్శించడం సభా హక్కుల ఉల్లంఘనే.వాస్తవ విరుద్ధమైన ,తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేసినందుకు గాను, ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి గారి పై శాసన సభా నియమావళి సెక్షన్ 168 కింద సభా హక్కుల ఉల్లంఘన నోటీసును ఇస్తున్నాము .తక్షణమే మా విజ్ఞప్తిని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మనవి.

ఇట్లు

(G. MAHIPAL REDDY)
MLA

(B. LAXMA REDDY)
MLA

Scanned with OKEN Scanner